

పురస్కార గ్రహీతలతో అతిథులు, నిర్వాహకులు

ప్రోత్సాహాన్నిచ్చేవి పురస్కారాలు

చిక్కడపల్లి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): పురస్కారాలు ప్రోత్సాహాన్ని ఇస్తాయని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. ఆదివారం త్యాగరాయగానసభలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, మహేష్‌చంద్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వివిధ రంగాలవారికి పురస్కారాల ప్రదానం జరిగింది. ఈ సందర్భంగా నర్ల సురేష్, డా. నల్లతీగ శ్రీనివాసాచార్యులు, డా. రాధా కుసుమ, మిరియాల లక్ష్మి, ఆమంచ అంజయ్య, వీణసింగ్, రసపుత్ర రజని, దాసరి వంశీకుమార్, భాస్కర్, ఆలియా బాను, మేడిశెట్టి వెంకటేశ్వర్లు, మధుసూదన్‌వుకు స్వామి వివేకానంద స్ఫూర్తి పురస్కారాలను ప్రదానం చేశారు. సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, నిట్టల గోపాలకృష్ణ, వేణోగోపాల శర్మ, కె.మురళీమోహన్‌రాజు, వీవీ.మహేశ్వరరావు, కవులు, కళాకారులు పాల్గొన్నారు.

అందరూ కలిసిమెలిసి ఉంటేనే అందం :ఆప్

కవాడిగూడ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ముగ్గుల్లో కలిసి ఉన్న రంగుల లాగానే మన దేశంలో ఉన్న అన్ని కులాలు, మతాల వారు కలిసిమెలిసి ఉంటేనే అందమని తెలంగాణ ఆమ్‌ఆద్మీపార్టీ(ఆప్) రాష్ట్రకన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అన్నారు. ఆదివారం సంక్రాంతి పండగ సందర్భంగా చిక్కడపల్లిలోని సూర్యనగర్‌లో ఆప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు పోటాపోటీగా ముగ్గులు వేశారు. విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర మహిళా నాయకురాలు అడ్వకేట్ యమునాగౌడ్, పార్టీ నాయకులు జావిద్ షరీఫ్, సురేందర్, ఎస్ఎన్‌రెడ్డి, అబ్బాస్, అజీం, లక్షానాయుడు, విశాలి, అర్షిత, భార్గవి, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

దళిత పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం కరువైంది

- ఏఏవైఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వినయ్‌కుమార్

కవాడిగూడ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): దళిత పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం నుంచి కనీస ప్రోత్సాహం కరువైందని అలిండియా అంబేడ్కర్ యువ జన సంఘం(ఏఏవైఎస్) రాష్ట్ర అధ్యక్షుడు కడారి వినయ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఇందిరాపార్కు వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏఏవైఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కడారి వినయ్‌కుమార్, కోశాధికారి బోయినపల్లి ప్రమోద్, కార్యదర్శులు అప్పలరాజు, దాసరి ప్రభు, ప్రమోద్‌కుమార్ మాట్లాడారు. ప్రభుత్వ స్పందన లేకపోవడంతో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే నుమాయిష్‌లో దళిత వ్యాపార వేత్తలకు స్టాల్స్ దక్కలేదని పేర్కొన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకొని న్యాయం చేయాలని వారు కోరారు.

'అరాంఘర్ ఫ్లైఓవర్‌కు శివశంకర్ పేరు పెట్టాలి'

కవాడిగూడ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): పాతబస్తీలోని అరాంఘర్ నుంచి జూపార్కు వరకు నూతనంగా ప్రారంభించిన ఫ్లైఓవర్‌కు మాజీ కేంద్రమంత్రి, మాజీ గవర్నర్‌గా దేశానికి సేవలు అందించిన పుంజాల శివశంకర్ ఫ్లైఓవర్‌గా నామకరణం చేయాలని పీవీకే టీం సభ్యులు డిమాండ్ చేశారు. ఇందిరాపార్కు వద్ద ఆర్.విజయేందర్, కె.రవికుమార్, మహేష్, సంతోష్ విలేకరులతో మాట్లాడారు. నూతనంగా ప్రారంభించిన ఫ్లైఓవర్‌కు దివంగత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పేరును పెడతామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించగా మరోవైపు హైదరాబాద్ మాజీ ఎంపీ దివంగత నేత, ఎంఐఎం వ్యవస్థాపకులు సలావుద్దీన్ ఒవైసీ పేరు పెట్టాలని ఎంఐఎం నేతలు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. వీరిద్దరి పేర్లు కాకుండా హుస్సేనిఆలంలో జన్మించి, విద్యనభ్యసించి, సాధారణ అడ్వకేట్‌గా జీవితం ప్రారంభించి, కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా, రెండు రాష్ట్రాలకు గవర్నర్‌గా సేవలు అందించిన పుంజాల శివశంకర్ పేరును పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, అభిషేక్ చారి, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాదిగ, ఉపకులాలకు అన్ని పార్టీలూ సీట్లు కేటాయించాలి: టీఎంఎస్ఎంకే

బర్కత్‌పుర, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాదిగ, మాదిగ ఉపకులాలకు అన్ని రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించాలని తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి(టీఎంఎస్ఎంకే) చైర్మన్ పోకల కిరణ్‌మాదిగ డిమాండ్ చేశారు. బర్కత్‌పురలోని సంఘం కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగబోతున్నాయని దోపిడీదారులకు టికెట్లు కేటాయించకుండా ఉన్నత విలువలు కలిగిన మానవతావాదులకు ఎంపికచేసి టికెట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. మాదిగ, మాదిగ ఉపకులాలకు అన్ని రాజకీయపార్టీలు అవకాశం కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకొని మాదిగ సామాజిక వర్గానికి చెందిన పట్ట అభ్యర్థులను ఎంపికచేయాలన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాదిగలకే ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో గొల్లపల్లి దయానందరావు. కల్యాణ్ ప్రేమ్, రాజు. నందికొండల్‌రావు. పుష్పాంజలి, జగదీష్ మాదిగ, సుమన్ ముదిరాజ్, కొండూరు రాజు తదితరులు పాల్గొన్నారు.

● 2025 సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ

బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో.

రాంనగర్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని ఎంపీ ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆదివారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సమావేశంలో బీసీ సంఘాల నేతలు నీల వెంకటేష్, ఆలంపల్లి రాంకోటి, జి.మల్లేష్‌యాదవ్, శ్రీనివాస్, స్వరూప, శ్యామ్ పాల్గొన్నారు.

చిక్కడపల్లి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో..

చిక్కడపల్లి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): గంగపుత్రులు అన్ని రంగాల్లో రాణించాలని చిక్కడపల్లి గంగపుత్ర(బెస్త) సంఘం అధ్యక్షుడు గుండు జగదీష్ బాబు అన్నారు. చిక్కడపల్లి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ 2025ను ఆదివారం గాంధీనగర్ డివిజన్ జవహర్‌నగర్‌లో గుండు జగదీష్ ఇతర సంఘం సభ్యులు ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షుడు గుండు జగదీష్ మాట్లాడుతూ రాజకీయరంగంలో గంగపుత్రులు గొప్పగా రాణించాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు నరాల వెంకటేష్, ఎం. వినోద్, సురేందర్, నరసింహ, కట్కూరి స్వామి, పారుపల్లి యాదగిరి, రాజ్‌కుమార్, పెద్దపల్లి సుజాత, ధనలక్ష్మి, సుమలత, సభ్యులు పాల్గొన్నారు.

అరుంధతినగర్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో

చిక్కడపల్లి: అరుంధతినగర్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఠా జైసింహ, సంఘం అధ్యక్షులు కైరంకొండ నర్సింగ్‌గంగపుత్ర, గౌరవాధ్యక్షులు ప్రకాష్‌గంగపుత్ర, రాజు, దేవయ్య, వంశీకృష్ణ, నవీన్, సంగయ్య, సురేష్, చందు, నవీన్, ప్రవీణ్, దనుంజయ్, కనకరాజు, భాస్కర్, రామ్‌చందర్, సాయి, గణేష్, దేవేందర్, రామ్‌చందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో

చిక్కడపల్లి: జవహర్‌నగర్ పద్మశాలీ సంఘం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం సాయంత్రం చిక్కడపల్లిలో ఆవిష్కరించారు. గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్, కాంగ్రెస్ నగర ఉపాధ్యక్షుడు గుర్రం శంకర్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. సంఘం నేతలు సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, శంకర్, ఊర్మిళ, వెంకటేష్, పావయ్య తదితరులు పాల్గొన్నారు.

రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో..

గోల్నాక: రజక వృత్తిదారుల సంఘం హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం-2025 క్యాలెండర్‌ను గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమయ్య, రాపర్తి ప్రభాకర్, భాస్కర్‌రావు, రాజు, మంగయ్య, జాతి దుర్గయ్య, నాగరాజు, వెంకటేశ్వర్లు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద ఆశయాలు సాధించాలి



రామకృష్ణమఠంలో నిర్వహించిన జాతీయ యువజన దినోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు



గంగానగర్‌లో నివాళులర్పించిన బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్‌రావు తదితరులు



ట్యాంక్‌బండ్‌పై స్వామి వివేకానంద విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న హరియాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ నేతలు



నాగమయ్యకుంటలో వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గోపాల్, బీఆర్ఎస్ యువజన నాయకుడు జైసింహ, హరీష్ తదితరులు



బాగ్‌అంబర్‌పేటలో వివేకానంద విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ వెంకటరెడ్డి తదితరులు

అంబర్‌పేట/ముషీరాబాద్ జోన్‌బృందం, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో స్వామి వివేకానందస్వామి జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను వివిధ రాజకీయపార్టీలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ రెండు నియోజకవర్గాల్లో జరిగిన వేడుకల్లో హరియాణా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, కార్పొరేటర్లు కె.రవిచారి, జి.రచనశ్రీ, సుప్రియానవీన్, పావని వినయ్‌కుమార్, యాకర అమృత, పద్మావెంకటరెడ్డి, కన్నె ఉమాదేవి, మాజీ కార్పొరేటర్లు బి.వెంకటరెడ్డి, పలుస బాల్‌రాజ్ గౌడ్, టీడీపీ రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం.అరవిందకుమార్‌గౌడ్, నగర అధ్యక్షుడు పి.సాయిబాబా, అడిక్‌మెట్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్, రాంనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు గడ్డం సతీష్, బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జైసింహ, అడికమెట్ డివిజన్ బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు హరీష్ తదితరులు స్వామి వివేకానంద విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



నింబోలిఅడ్డలో వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ ఉమాదేవి, సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ తదితరులు



టీడీపీ నగర కార్యాలయంలో నివాళులర్పిస్తున్న రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు అరవింద్‌కుమార్‌గౌడ్, నగర అధ్యక్షుడు పి.సాయిబాబా తదితరులు



బీజేపీనగర కార్యాలయంలో వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు



గోల్నాక డివిజన్ గంగానగర్‌లో నివాళులు అర్పించిన మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ నాయకులు



ఇందిరాపార్కు చౌరస్తాలో నివాళులు అర్పిస్తున్న కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ తదితరులు



విద్యానగర్‌లోని వివేకానంద డిగ్రీ కళాశాలలో నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ ప్రొ. ప్రభ, అధ్యాపకులు



గంగానగర్‌లో నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నేత నందకిషోర్‌యాదవ్



బాగ్‌లింగంపల్లిలో వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న రాంనగర్ కార్పొరేటర్ రవిచారి, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు సతీష్ తదితరులు



రాంనగర్ గుండు చౌరస్తాలో వివేకానంద చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పిస్తున్న బీజేపీ అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు సాయికృష్ణయాదవ్, శేషసాయి, నరేష్ తదితరులు

బాధిత కుటుంబానికి రూ.50లక్షలు చెల్లించాలి: ఎమ్మెల్యే

ముషీరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): భోలక్‌పూర్ ఇందిరానగర్‌కు చెందిన నర్సింగ్‌రావు, జయశ్రీ కుమారులు ధనూష్ (19), లోహిత్ (17) శనివారం సిద్దిపేటలోని కొండపోచమ్మ జలాశయంలో దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. అంబర్‌పేటలోని హర్రాస్ పెంట శ్మశానవాటికలో ధనూష్, లోహిత్‌ల అంత్యక్రియలు నిర్వహించారు. అంతకుముందు ధనూష్, లోహిత్‌లకు ఎమ్మెల్యే ముఠాగోపాల్, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు నివాళులర్పించి, వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ.. ధనూష్, లోహిత్ తల్లిదండ్రులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రూ.50లక్షలు చెల్లించాలన్నారు. కొండపోచమ్మ సాగర్ వద్ద ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోకపోవడం వల్లే వీరు మృతిచెందారని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కొండపోచమ్మ జలాశయంలో ఐదుగురు ప్రమాదవశాత్తు మృతిచెందారని ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ ఆరోపించారు. ప్రభుత్వం బాధ్యత వహిస్తూ బాధిత కుటుంబాలకు రూ.20లక్షలు, డబుల్‌బెడ్‌రూం, ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. బాధితులను ఆదుకునే విధంగా సీఎం దృష్టికి తీసుకెళ్తా అని మాజీ ఎంపీ వి.హనుమంత్‌రావు అన్నారు. బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తాం చెప్పారు.




ధనూష్, లోహిత్‌ల భౌతికకాయాల వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్ఎస్ నేతలు



మాట్లాడుతున్న ప్రొఫెసర్ జి.హరగోపాల్, తదితరులు

రాములుపై దాడిచేసిన నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి: వక్తలు

రాంనగర్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా తక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములుపై దాడిచేసిన నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి శిక్షించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, ప్రొఫెసర్ జి.హరగోపాల్, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, కొండె నాగేశ్వరరావు, తిరుపతి, పీడీఎస్‌యూ, పీయూఎల్ నాయకులు నామాల ఆజాద్, ప్రదీప్ మాట్లాడారు. నూతన విద్యా విధానంలో మతోన్మాద శక్తులు విద్యా సంస్థల్లోకి చొరబడి అక్కడ ఉన్న అకాడమిక్ వాతావరణం కలుషితం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రధానోపాధ్యాయుడిపై దాడిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఆలయ మేనేజింగ్ ట్రస్టీ తదితరులు

నేటి నుంచి మల్లికార్జునస్వామి జాతర

ముషీరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): బాకారంలోని ప్రసిద్ధిగాంచిన భ్రమరాంభ మల్లికార్జునస్వామి (మల్లన్న) బ్రహ్మోత్సవాలు 13వ తేదీ ఉదయం 6గంటల నుంచి ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ మేనేజింగ్ ట్రస్టీ నల్లవెల్లి అంజిరెడ్డి తెలిపారు. ఆదివారం బాకారంలో ఈ మహోత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, మాజీచైర్మన్ ఊర్మిళ, సురేష్ కుమార్, రామానందరెడ్డి, యాదగిరి, రాజు, రవిందర్ గౌడ్, సుదర్శన్‌రెడ్డి, ఆలయ కమిటీ మాజీ ఈవో రఘులు పాల్గొన్నారు.

రంగానగర్ బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ ఫీస్ట్

ముషీరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): రంగానగర్‌లోని తెలుగు బాప్టిస్ట్ చర్చ్‌లో ఆదివారం క్రిస్మస్ ఫీస్ట్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ.. ఏసుక్రీస్తు బోధనలు అనుచరనియం అని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, కాంగ్రెస్ సికింద్రాబాద్ జిల్లా కార్యదర్శి జయకుమార్, రెవరెండు వి.ఎలియా, పాస్టర్ ప్రవీణ్ కుమార్, చర్చి కార్యదర్శి అరుణ్ కుమార్, కోశాధికారి కిరణ్ కుమార్, నాయకులు లారెన్స్, మోహన్‌బాబు పాల్గొన్నారు.

బీజేపీ డివిజన్ అధ్యక్షుడికి సన్మానం

ముషీరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): బీజేపీ ముషీరాబాద్ డివిజన్ నూతన అధ్యక్షుడు కంచికుమార్ ముదిరాజ్‌ను డివిజన్ నాయకులు ఆదివారం సన్మానించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్, ఆయనకు శాలువాలు కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నగర కార్యదర్శులు కుషాల్‌గౌడ్, అనిల్ కుమార్, బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ ఎం.నవీన్‌గౌడ్ పాల్గొన్నారు.



కంచి కుమార్‌ను సన్మానించిన కార్పొరేటర్ సుప్రియా నవీన్ గౌడ్, కుషాల్ గౌడ్

ఎల్అండ్‌టీ చైర్మన్ వ్యాఖ్యలు కార్మిక హక్కులను హరించడమే : ఐద్వా

ముషీరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ఎల్అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణియన్ వ్యాఖ్యలు కార్మిక హక్కులను వరించడమే అని ఐద్వా గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్‌సిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎ.పద్మ, వరలక్ష్మి, సహాయ కార్యదర్శులు కె.నాగలక్ష్మి అన్నారు. కార్మికులు వారానికి 90 గంటలు పనిచేయాలని, భార్యల ముఖాలు ఎంతసేపు చూస్తారు. ఆదివారం కూడా ఆఫీసుకు వచ్చి పనిచేయాలని చేసిన వ్యాఖ్యలు కార్మికులనే కాకుండా వారి కుటుంబ సంబంధాలను కూడా హరించడమే అన్నారు. వెంటనే తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

పతంగుల పంపిణీ

బర్కత్‌పుర, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పర్వదినం సందర్భంగా కాచిగూడలోని జీవీఆర్ కరాటే అకాడమీలో విద్యార్థులకు పతంగుల పంపిణీ చేశారు. హిమాయత్‌నగర్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్‌గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని పతంగులకు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు జాగ్రత్తగా పతంగులు ఎగురవేయాలని, ఇళ్లపై ఎక్కితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. సంక్రాంతి పర్వదినం భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. జీవీఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జీఎస్.గోపాల్‌రెడ్డి, కరాటే మాస్టర్లు అమృతారెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.



విద్యార్థులకు పతంగులను పంపిణీ చేస్తున్న హిమాయత్‌నగర్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్‌గౌడ్

18 వరకు నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన

బర్కత్‌పుర, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలపై ఈనెల 13 నుంచి 18వ తేదీ వరకు అవగాహన శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు దక్షిణభారత అడ్వకేట్ జేఏసీ అధ్యక్షుడు సుధానాగేందర్ తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భారతీయ న్యాయ సన్హిత (బీఎన్ఎస్), భారతీయ న్యాయ సురక్ష సన్హిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్షా అదినీయం (బీఎస్ఏ) తదితర క్రిమినల్ చట్టాలపై ఈ అవగాహన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువ న్యాయవాదులు, యువతీయువకులు ఈ శిబిరంలో పాల్గొనవచ్చని తెలిపారు. 8885670270 ఫోన్ నెంబర్‌లో పేర్లను నమోదు చేసుకోవాలని, నల్లకుంటలోని జేఏసీకార్యాలయంలో శిక్షణ ఉంటుందని తెలిపారు.

బీజేపీ నూతన అధ్యక్ష, సభ్యుల ఎన్నిక

బర్కత్‌పుర, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట నియోజకవర్గంలోని నాలుగు డివిజన్లకు నూతన అధ్యక్షులను నియమించినట్లు ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ జె.శ్రీకాంత్, కో-రిటర్నింగ్ ఆఫీసర్లు పందిర్ల ప్రసాద్, చిట్టి శ్రీధర్ తెలిపారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు నియామకం త్వరలో ప్రకటిస్తామని వారు తెలిపారు. కాచిగూడ డివిజన్ నూతనఅధ్యక్షుడిగా టి.బల్వీర్, జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా కె.కృష్ణకుమార్, నల్లకుంట డివిజన్ అధ్యక్షుడిగా కె.ప్రశాంత్‌జోషి, జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా కేబీ.నర్సింగ్‌రావు, గోల్నాక డివిజన్ అధ్యక్షుడిగా ఎస్.శ్రీధర్‌గౌడ్, జిల్లా కౌన్సిల్‌సభ్యుడిగా వై.దామోదర్‌నాయుడు, అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడిగా సీహెచ్.నరేష్‌గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా దాసోజు నాగభూషణంచారి నియమితులైనట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని శ్రీనగర్‌కాలనీ అధ్యక్షుడిగా జి.అనంతలక్ష్మి, జిల్లా కౌన్సిల్‌సభ్యుడిగా హరీష్‌యాదవ్, నాంపల్లి నియోజకవర్గంలోని మోహిదీపట్నం డివిజన్ అధ్యక్షుడిగా చింతల రాజేష్, జిల్లా కౌన్సిల్‌సభ్యుడిగా జనార్దన్‌రావు, మల్లేపల్లి డివిజన్ అధ్యక్షుడిగా పి.చంద్రశేఖర్, జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా జి.జగన్నాథంరాజు ఎన్నికైనట్లు తెలిపారు.

18న సద్గురు త్యాగరాజ ఆరాధనోత్సవం

నల్లకుంట, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): శ్రీసరస్వతి సంగీత విద్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 18న త్యాగరాజస్వామి ఆరాధన ఉత్సవం నిర్వహించనున్నట్లు ప్రముఖ సంగీత విద్వాంసులు, ప్రిన్సిపాల్ పోపూరి శ్రీనివాసశర్మ వెల్లడించారు. ఆదివారం నల్లకుంటలోని శ్రీసరస్వతి సంగీత విద్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 18న బాగ్‌అంబర్‌పేటలోని శ్రీషిరిడీసాయిబాబా ఆలయంలోని ధ్యానమందిరంలో సాయంత్రం 5 గంటలకు త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవం, శ్రీసరస్వతి సంగీత విద్యాలయం వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

కార్మికుల కనీస వేతనాలకు సహాయం చేస్తా

చిక్కడపల్లి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలోని కార్మికులకు కనీస వేతనాల విషయంలో సహాయం చేస్తామని రాష్ట్ర కార్మికశాఖ కనీస వేతనాల సలహా మండలి సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి కనీసవేతనాల సలహామండలి సభ్యులుగా నియమితులైన సందర్భంగా ఆదివారం ఆయనను గాంధీనగర్ డివిజన్‌లోని ప్రియా అపార్ట్‌మెంట్‌లో అపార్ట్‌మెంట్ అసోసియేషన్ వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు సీతారామ్ వేమూరి, కార్యదర్శి నిర్మల్‌కుమార్, కోశాధికారి విద్యాసాగర్, దేశికళ, తదితరులు పాల్గొన్నారు.

రద్దీకి అనుగుణంగా.. రైల్వే స్టేషన్లలో సౌకర్యాలు

బర్కత్‌పుర, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పర్వదినం సందర్భంగా రైల్ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ డీఆర్ఎం లోకేష్ వైష్ణవి తెలిపారు. ఆదివారం రాత్రి కాచిగూడ రైల్వేస్టేషన్‌ను డీఆర్ఎం సందర్శించారు. రైల్వే స్టేషన్లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఆర్ఎం మాట్లాడుతూ రైల్వే స్టేషన్లో అన్ని సౌకర్యాలు కల్పించామని ప్రయాణికులు క్రమశిక్షణగా సాఫీగా కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీడీఎస్‌టీఓ విజయ్ కుమార్, కాచిగూడ రైల్వే స్టేషన్ డైరెక్టర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో అగ్నిప్రమాదం

చిక్కడపల్లి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ వై జంక్షన్ సమీపంలోని ఓ అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్‌లో ఆదివారం అగ్నిప్రమాదం సంభవించింది. మూడో అంతస్తులోని ఫ్లాట్‌లోని గృహోపకరణాలు, సామగ్రి దగ్ధమయ్యాయి. రాఘవేంద్ర అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్‌నెంబర్ 307లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కొత్త సూర్యనారాయణ భార్య ఝాన్సీ కుమారుడు సూర్యకృష్ణతో నివాసముంటున్నారు. సంక్రాంతి పండుగకు అశ్వారావుపేటకు ఆదివారం ఉదయం 8 గంటలకు బయలుదేరి వెళ్లారు. 10 గంటల సమయంలో ఫ్లాట్‌లోంచి దట్టమైన పొగలు, మంటలు రావడంతో ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. ఫైర్‌సేఫ్టీ ఆఫీసర్ బి.నరసింహ సిబ్బందితో కలిసి ఘటనస్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ భానుప్రకాష్, ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు, చిక్కడపల్లి డిఐ శేఖర్, ఎస్ఐ అభిలాష్, మౌనిక తదితరులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. రూ.10 లక్షల ఆస్తినష్టం సంభవించినట్లు పోలీసులు అంచనా వేశారు. ఎమ్మెల్యే గోపాల్ సంఘటనస్థలాన్ని సందర్శించి, వివరాలను ఏసీపీని అడిగి తెలుసుకున్నారు.